327)లలిత

ప॥ భోగము నేను నీకు భోగివి నీవు। శ్రీగురుడ నిన్నిటాను చిత్తగించు నన్నును॥

చ॥ చక్కనిజన్మపుసంసారవృక్షమునకు। పక్కవఫలము నీవు భావించగా।
మక్కువ గర్మమనేటిమత్తగజమును। యెక్కిన మావటీడవు యెంచగ నీవు॥

చ॥ నెట్టన దేహమనేటి నిర్మలజన్మమునకు। పట్టమేలుచుండినభూపతివి నీవే।
దిట్టయైనచిత్తమనే తేజిగుఱ్ఱమునకు। వొట్టుక రేవంతుడవు వుపమింప నీవు॥

చ॥ సంతతమైనభక్తిచంద్రోదయమునకు। రంతుల జెలగు సముద్రమవు నీవు।
చెంతల శ్రీవేంకటేశ జీవుడనేమేడలోన। అంతర్యామివి నీవు అంకెలజూచినను॥